

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

03 జులై 2025 పేజీలు : 08


- నెల్లూరు 13వ డివిజన్‌లో పర్యటించిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- ఇంటింటికి వెళ్లి తొలి ఏడాది కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరించి కరపత్రాలు పంపిణీ చేసిన మంత్రి నారాయణ
- మహిళలకు, రైతులకు గుడ్‌న్యూస్ చెప్పిన మంత్రి నారాయణ
- అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు
- 13వ డివిజన్లో మంత్రికి స్వాగతం పలికిన ప్రజలు



### కూటమి ప్రభుత్వ తొలి ఏడాది

# సుపరిపాలన అద్భుతం



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్ యలమవారిదిన్నె నుంచి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేపట్టారు. డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మంత్రి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాన్ని ప్రతి ఇంటి సభ్యునికి అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి నారాయణ ప్రజలను కోరారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డివిజన్‌కు విచ్చేసిన మంత్రి నారాయణకు స్థానికులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ.. కరపత్రాలు అందజేస్తూ.. మంత్రి నారాయణ ముందు కదిలారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఇంటింటికి టీడీపీ కార్యక్రమంతో పండుగ వాతావరణం కనిపించిందన్నారు. 13వ డివిజన్‌లోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల గురించి వివరించే క్రమంలో ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిదని తెలియజేశారు. ప్రతీ ఇంటికి మూడు, నాలుగు ప్రభుత్వ పథకాలు చేరాయని సంతోషం వ్యక్తం చేశారు. దీంతో లబ్ధిదారుల

-మిగతా 2లో

# మాకు తల్లికి వందనం పడింది

- థ్యాంక్యూ మేడమ్.. థ్యాంక్యూ సార్
- ఇంటింటి ప్రచారంలో చిన్నారుల కేరింత
- సీఎం చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు ప్రత్యక్ష నిదర్శనం
- చిన్నారుల పట్టరాని సంతోషంతో మురిసిపోయిన వేమిరెడ్డి దంపతులు



**సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో చిన్నారులు సందడి చేశారు. చదువుకుంటున్న తమకు తల్లికి వందనం పథకంలో డబ్బులు వేయడంపై కేరింతలు కొట్టారు. థ్యాంక్యూ మేడమ్, థ్యాంక్యూ సార్ అంటూ.. తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు.. బుధవారం బుచ్చిరెడ్డిపాలెం టౌన్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పలువురు చిన్నారులు సందడి చేశారు. ప్రచారంలో భాగంగా వేమిరెడ్డి దంపతులు 17వ వార్డులో పర్యటిస్తుండగా ఒక మిద్దెపై ట్యూషన్‌లో ఉన్న చిన్నారులు.. వేమిరెడ్డి దంపతులను మేడం, సార్ అంటూ పలకరించారు. చిన్నారుల సందడి చూసిన వేమిరెడ్డి దంపతులు.. మిద్దెపైకి వెళ్ళి చిన్నారులను పలకరించారు. మీ అందరికీ తల్లికి వందనం పడిందా, మీ అమ్మ వాళ్ళు చెప్పరా.. అని వేమిరెడ్డి దంపతులు అడగగా.. చిన్నారులు అందరికీ పడిందంటూ సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో మంచి భవిష్యత్తు ఉంటుందని

>> 2లో..

### చంద్రబాబు సుపరిపాలనలో

# ప్రజలు సుభిక్షంగా ఉన్నారు




- రామతీర్థం నుంచి ఇంటింటికి టీడీపీకి శ్రీకారం
- తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముక
- ఏడాది పాలనా సందర్భంగా చంద్రబాబును ఆశీర్వదించండి
- ఎక్కడికి వెళ్లినా మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

02

### సర్వోదయ మండలి

# విస్తృత సేవా కార్యక్రమాలు

**కలెక్టర్‌ని కలిసిన మండలి సభ్యులు**



02 పేజీలో

రాష్ట్ర సర్వోదయ మండలి ఆధ్వర్యంలో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిబాబు తెలిపారు.

### రొట్టెల పండుగలో పారిశుధ్య నిర్వహణకు

# ప్రాధాన్యం కల్పించండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభమవుతున్న బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత కల్పించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శానిటేషన్ విభాగం ప్రణాళిక బద్దంగా విధులను నిర్వహించాలని కమిషనర్ వైఓ నందన్ సూచించారు. కార్పొరేషన్

-మిగతా 2లో

# చంద్రబాబు సుపరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు



ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విడవలూరు మండలం రామచంద్రాపురం, రామతీర్థం గ్రామాలలో ఇంటిటికి తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఇంటింటికెళ్ళి ఆమె ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆమె ప్రజల నుంచి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లకు సంబంధించిన వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడికెళ్ళినా చాలా మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, ఉచిత సిలెండర్లు, మత్స్యకార సేవలో, తల్లికి వందనం పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. విద్యాశాఖా మంత్రి లోకేష్ చేపట్టిన విద్యా సంస్కరణలు సత్‌ఫలితాలిస్తున్నాయన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్‌కు ఒక టీచర్ నియామకం చేశాక ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. డీఎస్సీ ద్వారా చేపడుతున్న ఉపాధ్యాయ నియామకాలలో రాష్టంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సోకార్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. విజన్ 2047తో రాష్టంలో నిరుద్యోగ సమస్య పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రామచంద్రపురం మరియు రామతీర్థం గ్రామంలో దాదాపు 65 లక్షలతో రోడ్లు, డ్రైన్లు నిర్మించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. అటు ప్రభుత్వ నిధులేకాక ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగునీటి కాలువలలో పూడిక తీత, గ్రామాలలో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. కార్యక్రమంలో టిడిపి కోవూరు నియోజకవర్గ ఇంచార్జ్ పుల్లారెడ్డి, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు హరిరెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసులతో పాటు పలువురు టిడిపి నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## మాకు తల్లికి వందనం పడింది

*(మొదటి పేజీ తరువాయి)*

చెప్పారా.. అని అడగగా పిల్లలు 'ఎస్ మేడం' అంటూ స్పందించారు. ఈ సందర్భంగా వారితో సరదాగా కొద్దిసేపు ముచ్చటించి బిస్కెట్లు పంచిపెట్టారు. చిన్నారుల సంతోషం చూసిన వేమిరెడ్డి దంపతులు మురిసిపోయారు. ఇదే సీఎం చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు నిదర్శనమని స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వ తొలి ఏడాది సుపరిపాలన అద్భుతం

*(మొదటి పేజీ తరువాయి)*

ఆనందానికి అవధుల్లేవని తెలిపారు. కూటమి ప్రభుత్వ తొలి ఏడాది పాలనలో ప్రజలంతా చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ఇదే క్రమంలో ప్రజల వద్ద నుంచి ఏవైనా సమస్యలు ఉంటే కూడా అడిగి తెలుసుకుంటున్నామని చెప్పారు. అవకాశం ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించామన్నారు. గత ప్రభుత్వానికి.. మా ప్రభత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకొన్నారని తెలిపారు. ఏడాదిగా రాష్ట్రం చాలా ప్రశాంతంగా ఉందని ప్రజలు చెబుతున్నారన్నారు. ఇళ్ళు చుట్టుముట్టడాలు, గోడలు దూకి వెళ్ళి అరెస్ట్‌లు చేసే పరిస్థితి ఇప్పుడు లేదని ప్రజలే అంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాహకం వల్ల అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడుతోందన్నారు. ఆర్థిక పరిస్థితిని



చక్కబెడుతూ పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. తల్లికి వందనం నిధులు అకౌంట్‌లలో పడ్డాయన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ హామీ నెరవేర్చారని చెప్పారు. అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించారని హర్షం వ్యక్తం చేశారు. మాట ప్రకారం పెన్షన్ 4 వేల రూపాయలకు పెంచి ఇస్తున్నామని తెలిపారు. అతి త్వరలో మహిళలకు ఉచిత బస్సు ఆగస్ట్ నుంచి అమలు చేయబోతున్నారని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు మూడు విడతల్లో 20 వేలు ఇవ్వబోతున్నారన్నారు. పేదల అభ్యున్నతి కోసం పీ4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టారని మంత్రి తెలియజేశారు. సీఎం పిలుపుతో మార్గదర్శకులు ముందుకొస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు ఓపిక పడితే మానిఫెస్టో హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, డివిజన్ నాయకులు కాయల తిరుపతి, ఊటుకూరు చంద్ర, కాయల ప్రసాద్, కాయల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యం కల్పించండి

*(మొదటి పేజీ తరువాయి)*

కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్ వారాంతపు సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ దూర ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు మార్గనిర్దేశక సూచికలు ఏర్పాటు, పార్కింగ్ వసతులతో పాటు దర్గా ప్రాంగణంలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించేలా నెల్లూరు నగరపాలక సంస్థలో సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. దర్గా ప్రాంగణం, రొట్టెలు మార్చుకునే తీరంలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఎలాంటి భంగం వాటిల్లకుండా నిరంతరం పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టడం, రొట్టెలు మార్చుకునే నీళ్లలో ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించడం, పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు తగ్గ విధంగా మరుగుదొడ్లను నిరంతరం శుభ్రంగా ఉంచడం, అన్ని ప్రాంతాల్లో నిరంతరం మంచినీటి సదుపాయం కల్పించడం, మంచినీటి నాణ్యతకై క్రమం తప్పకుండా పీపీఎం పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, భక్తులకు ఉచితంగా వైద్య సేవలు, మెడిసిన్ అందించడం, దర్గా ప్రాంగణంలో విక్రయించే ఆహార పదార్థాలు నాణ్యతతో ఉండేలా తనిఖీలు చేయడం, పారిశుధ్య నిర్వహణపై అనుక్షణం ప్రత్యేక దృష్టి పెట్టి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పర్యవేక్షించనున్నామని కమిషనర్ చెప్పారు. శానిటేషన్ విభాగం సిబ్బంది అందరూ 5వ తేదీ నుంచి విధులలో అప్రమత్తంగా ఉండి, పారిశుధ్య నిర్వహణను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. సమావేశంలో నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్, మలేరియా వైద్యాధికారి జిజియా బాయి, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లోనూ.. సుపరిపాలనపై తొలి అడుగు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం సాయంత్రం నెల్లూరు రూరల్ పరిధిలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ముఖ్య నేతల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, టీడీపీ సీనియర్ నేత ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ రూరల్ మండలాధ్యక్షులు పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే మండల కార్యాలయ ఇన్చార్జి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్వోదయ మండలి విస్తృత సేవా కార్యక్రమాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వోదయ మండలి (సర్వ సేవా సంఘ్ అఖిల భారత సర్వోదయ మండలి అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలను నెల్లూరు జిల్లాలో మరింతగా విస్తృతం చేస్తామన్నారు. సాంఘిక, వైద్య, సామాజిక సేవల్లో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్‌ని కలిసి తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను వివరించి తమకు సహకారం ఇవ్వాలని వారు కోరారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని కలెక్టర్ ఆనంద్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ఆర్గనైజింగ్ కార్యదర్శులు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తమ సంస్థ ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలోని పల్లిపాడులో ఉన్న పినాకిని గాంధీ ఆశ్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులతోపాటు జిల్లా సభ్యులు సందర్శించి గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గ కమిటి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ప్రేమకుమార్, జిల్లా ఆర్గనైజర్ గాలి అంకయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎంజీ చంద్రశేఖర్, జిల్లా వైస్ ప్రెసిడెంటు రత్న రాజు, జాయింట్ సెక్రటరీ వేదాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఎంఆర్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్ జన్మదిన వేడుకలు నెల్లూరు కొండాయపాలెం దగ్గర ఉన్న కాప్స్ సంస్థ (చైల్డ్ అండ్ పోలీస్ ప్రాజెక్ట్)లో నూరుబాషా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ ఆధ్వర్యంలో పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, ఫోన్ ద్వారా బీఎంఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమం కాప్స్ సంస్థలో నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు రఘురాం ముదిరాజ్ మాట్లాడుతూ.. బీద మస్తాన్ రావు కష్టపడి ఎదిగారని, అన్ని కులాల వారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తారని, ఆయనకు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పాలమాల శ్రీహరి మాట్లాడుతూ.. బీద మస్తాన్‌రావు బీసీల ఆశాజ్యోతి అని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. అలాగే నూరుబాషా సంఘ నాయకులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మీరా సాహెబ్, షేక్ షరీఫ్, షేక్ మస్తాన్‌వలి, షేక్ మౌలాలి, షేక్ చాంద్‌బాషా, షేక్ మస్తాన్‌లు కార్యక్రమంలో పాల్గొని.. బీఎంఆర్ ఎల్లవేళలా నూరుబాషా కులస్తులకు అండగా ఉంటారని, వారికి అల్లా ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని దువా చేశారు.

# టి.ముస్తాపురంలో గడపగడప ఎక్కిన మంత్రి ఆనం



- అడుగడుగునా పూలవర్షంతో స్వాగతం
- మహిళల మంగళహారతులు
- ప్రజలకు సంక్షేమకరపత్రాలు
- సమస్యల పరిశీలన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా తొలిరోజైన బుధవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని టి.ముస్తాపురంలో రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రతిగడప ఎక్కారు. ప్రజలందరినీ కలిశారు. తొలుత ఆయన ఎన్టీయార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రి ఆనంకు మహిళలు పూలవర్షం కురిపిస్తూ రోడ్డుపై చల్లుతూ స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతిలిచ్చారు. బాణాసంచామోతల కోలాహలం మధ్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మంత్రి రామనారాయణరెడ్డి ప్రతి ఇంటికెళ్ళి తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈఏడాది పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేసిన అభివృద్ధి, ప్రజలకందిస్తున్న సంక్షేమఫలాలు, పరిష్కరిస్తున్న సమస్యలు గురించి ప్రజలకు వివరించడంతోపాటు ఆ వివరాలతో కూడిన కరపత్రాలను అందరికీ అందజేశారు. ఇప్పటికే ఈఏడాదిలో అమలుచేసిన ఎన్నికలనాటి హామీలైన పెన్షన్‌పెంపు, ఉచితంగా గ్యాస్‌సిలిండర్లు, విద్యార్థులకు తల్లికివందనం నగదు జమ తదితరాలను వివరించారు. ఈనెలలో అన్నదాతసుఖీభవ, వచ్చేనెల15నుండి మహిళలకు ఉచితబస్‌సౌకర్యం, అనంతరం ఆడబిడ్డనిధి అమలు చేయనున్నామని ఆయన ప్రజలకు వివరించారు. ఇంటింటా ఏదేని సమస్యలున్నాయని అని అడిగి తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించి మిగతావాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో రోడ్డు, డ్రైన్ సమస్యలను గ్రామస్థులు మంత్రి రామనారాయనరెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే ఈసమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దాదాపు 30కుటుంబాల ఇళ్ళకు మంత్రి వెళ్ళి కరపత్రాలందజేసి ప్రభుత్వ పథకాలు పొందుతున్నారాలేదా అని అడిగి తెలుసుకోవడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు అయిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం పండుగలాగా జరిగింది. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, తహశిల్దారు పి.పద్మజకుమారి, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, ఇరిగేషన్ ఈఈ రవి, మెప్మా సివో జి.మాధవి, వివిద శాఖల అధికారులు, నియోజకవర్గ తెలుగుదేశం



పరిశీలకులు బుల్లెట్‌రమణ, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, నున్నా సంతోష్‌కుమార్, టిడిపి నియోజకవర్గ నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి,మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మర్రిపాడు మాజీ మండలాధ్యక్షుడు కటారి రమణయ్య, రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు దావా పెంచలరావు, ఏఎస్‌పేట, సంగం, అనంతసాగరం మండల తెలుగుదేశం అధ్యక్షులు అబ్బూరు రమేష్‌నాయుడు, బాణా శ్రీనివాసులురెడ్డి, మెట్టుకూరు కృష్ణారెడ్డి, టిడిపి జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, కొప్పోలు రమాదేవి, మాదాల శ్రీనివాసులునాయుడు, తెలుగుదేశం నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, గంగపట్ల చంద్రశేఖరయ్య, నలిశెట్టి శ్రీనయ్య, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, కర్నాటి రవీంద్రారెడ్డి, హయత్‌బాషా, వల్లూరు వెంకటరమణారెడ్డి, తూమాటి తిరుపతినాయుడు, దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, లక్ష్మినరసారెడ్డి, గ్రామ టిడిపి నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుల ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా బుధవారం సుపరిపాలన తొలి అడుగుపై టీడీపీ నాయకత్వం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల కన్వీనర్ల ఆధ్వర్యంలో టీడీపీ నాయకుల సహకారంతో నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలిఅడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది కాలంలో తలపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వింజమూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో ఉదయగిరి టీడీపీ పరిశీలకులు వికాస్ హరికృష్ణ సారథ్యంలో వింజమూరు లోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, ఉచిత గ్యాస్ పంపిణీ, తల్లికి వందనం, తదితర పథకాలపై వివరించారు. ఆడపడుచులు, వృద్ధులు, వికలాంగులు, యువత, బాబు పాలన బాగుంది, సురేష్ అన్న సేవకుడు అంటూ కొనియాడుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, ప్రతి ఒక్కరు ఆనందంగా ఆశీర్వదిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విధివిధానాలతో విసిగి పోయిన ప్రజానీకం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనలో ఆనందంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రజాసేవకుడని, సొంత నిధులతోనే అనేక కార్యక్రమాలు నిర్వహించారని, ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యలను తీరుస్తున్న ప్రజాసేవకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని కొనియాడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసు నాయుడు, గురజాల గోపి, పాములపాటి మాలాద్రి, ఆరుకొండ శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, కేవిఎస్ నాయుడు, ఎం.పవన్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## రఘురామయ్య ఉత్తరక్రియలు హాజరైన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం లోని కందమూరు గ్రామం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడుపుడి రఘురామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి ఉత్తరక్రియలు కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షుడు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షుడు బండ్ల రాజేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు గునాపాటి శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ నాయకులు అంబటి శ్యామ్ గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమంచర్ల, సౌత్ మోపూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల సౌత్ మోపూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్ మాట్లాడుతూ.. ఎరువుల యాజమాన్యం గురించి తెలియజేస్తూ విచక్షణారహితంగా కాంప్లెక్స్ ఎరువులు పైపాటుగా వాడరాదని తెలియజేశారు. అదేవిధంగా వరి పైరుకు పైపాటుగా యూరియా, పోటాష్ మాత్రమే పైపాటుగా వాడవల్సిందిగా తెలిపారు. అలాగే యూరియా కూడా ఎకరానికి 100 నుంచి 110 కేజీలు మాత్రమే వాడవలనని తెలియజేశారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు బి.శ్రీదేవి మాట్లాడుతూ.. వరి నాటిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు రైతులకు నేరుగా అందుతాయని తెలిపారు. అలాగే కౌలు రైతులు కూడా తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమంచర్ల, సౌత్ మోపూరు గ్రామ రైతులు, సేంద్రీయ వ్యవసాయం చేసే బాబురావు భాస్కరరావు వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు శివ ప్రసాద్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం వాయిదా




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ ఐ.మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ ఐ.మోహన్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా అధికారులు హాజరుకాగా ఒకే ఒక్క ఎంపీటీసీ పల్లాల కొండారెడ్డి హాజరు కావడంతో ఎంపీడీవో ముందుగా పల్లాల కొండారెడ్డిని అధ్యక్ష స్థానంలో కూర్చోవలసిందిగా సూచించడంతో కొండారెడ్డి అధ్యక్షస్థానాన ఆసీనులయ్యారు మండల శాఖ అధికారులతో శాఖపరమైన అంశాలను చర్చించారు. సర్పంచ్ ఎన్.సుజనా జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి హాజరైనప్పటికీ ఎంపీటీసీ లందరూ గైరహాజరు కావడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ప్రకటించారు. అయితే ఎంపీపీకి పలువురు ఎంపీటీసీలకు నెలకొన్న అభిప్రాయ భేదాలతో మూడు నెలలకు ఒకసారి జరగాల్సిన సర్వసభ్య సమావేశాలు ఒక్కొక్కసారి ఎంపీటీసీలు ఎంపీపీ గైర్హాజరు కావడంతో కోరం లేకపోవడం వల్ల వాయిదాలు పడుతూ వస్తున్నాయి ఇప్పటికే మండలం అభివృద్ధికి మంజూరైన నిధులు ఉండగా ఏకాభిప్రాయం లేకపోవడంతో నిధుల వినియోగం చేసుకోవడానికి వీలు లేకుండా పోతుందని పలువురు భావిస్తున్నారు.

# సౌత్ మోపూర్‌లో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూర్ గ్రామంలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, చెన్నై, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, శోభారెడ్డి (యూఎస్‌ఏ)సౌజన్యంతో ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్స శిబిరం ముగింపు కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సౌత్ మోపూర్ గ్రామం నందు వారం రోజుల పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స అందించిన శంకర నేత్రాలయ చెన్నై యాజమాన్యానికి, వైద్యులకు మరియు కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, కాటంరెడ్డి శోభా రెడ్డి(యూఎస్‌ఏ) నెల్లూరు రూరల్ ప్రజలు పక్షాన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు ప్రతి ఒక్కరికి కూడా మెరుగైన వైద్యం అందించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే అనేక ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్నారు, ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలందరు సౌత్ మోపూర్ గ్రామంలో జూన్ నెల 30వ తేదీ వరకు నిర్వహించిన ఉచిత కంటి



శుక్లం శస్త్ర చికిత్స శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకొని, అవసరమైన వాళ్లకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య, టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే మండల కార్యాలయం ఇన్‌చార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరసయ్య, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, టీడీపీ నాయకులు రాపూరు శేఖర్, చెన్నారెడ్డి సురేందర్ రెడ్డి, చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అన్నం సుధాకర్ గౌడ్, తుళ్లూరు రామయ్య, ఆరెద్దల మణి, చీమల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సర్పంచ్‌లకు డివిజినల్ స్థాయిలో మూడు రోజులు శిక్షణ




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక స్వపరిపాలనలో మహిళా సాధికారిత గ్రామీణాభివృద్ధి దిశగా మార్పుపై నెల్లూరు డివిజన్ నందు గల మహిళా సర్పంచులకు డివిజినల్ స్థాయిలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారం నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు నెల్లూరు రూరల్ ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు ఇంటికి పరిమితం కాకుండా అన్ని రంగాలలో ప్రభుత్వంలోనూ పాలనలోనూ భాగస్వామ్యం కావాలని ప్రభుత్వాలు ఆశిస్తున్నాయని, విద్యా ఆర్థిక సామాజిక ప్రత్యేకంగా రాజకీయ రంగంలో మహిళలు కీలకంగా పాత్ర పోషించాలని ఉద్దేశంతో 33 శాతం నుంచి 50శాతం రిజర్వేషన్లు పెంచడం జరిగినదని. అన్ని రంగాలలో స్త్రీలు పురుషులకు సమానంగా సమాజంలో రాణించాలని ఉద్దేశంతో శిక్షణను ఏర్పాటు చేసి చైతన్యం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, అంతేకాకుండా కాలానుగుణంగా చట్టాలు స్త్రీలకు అనుకూలంగా మార్పు చేయటం వలన అన్ని రంగాలలో ఇప్పుడిప్పుడే స్త్రీలు రాణిస్తున్నారు. గ్రామస్థాయిలో కీలకమైన పదవి సర్పంచి కాబట్టి మీరు ఈ శిక్షణ ద్వారా చైతన్యమై గ్రామాభివృద్ధితోపాటు నాయకత్వం పరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు నెల్లూరు రూరల్ ఎంపీడీఓ వి.సైలేంద్ర కుమార్ శిక్షణలో పాల్గొన్న మహిళ సర్పంచ్‌లకు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంకు ట్రైనర్లుగా డీపీఆర్‌సీ నుండి బ్రహ్మయ్య, సుల్తాన్ అజీజ్, శ్రీవిద్య, జిలాని, డీటీఎం శివ తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మాజీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు వంగవీటి మోహనరంగా కాంశ్య విగ్రహం ఆవిష్కరణకు బుధవారం రాష్ట్ర మంత్రులు కావలికి విచ్చేశారు. మొదటిగా కావలి చేరుకున్న రాష్ట్ర మంత్రులకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కావలి పట్టణంలో ఆధునికరించిన పుల్లారెడ్డి నగర్ పార్కును రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కలిసి ప్రారంభించారు. అనంతరం ఆర్డిఓ ఆఫీస్ దగ్గరలో ఉన్న మెప్మా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ మార్ట్‌లను ప్రారంభించారు. అనంతరం అక్కడ మహిళలు సేకరించి నా ఉత్పత్తులను వారు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కావలి వెంగళరావునగర్లో ఆధునికరించిన ఉర్దూగర్ షాది ఖానా భవనం పున ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కావలి పట్టణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు నాయకత్వంలో అభివృద్ధి లో ముందుకి సాగుపోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి, జనసేన నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల ఏపీటీఎఫ్ శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఆ సంఘ బాధ్యులుగా నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిలర్ పేరం మల్లికార్జున్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులను ఏకం చేయడం ప్రస్తుతం విద్య యొక్క కార్పొరేటీకరణ మరియు మానిటైజేషన్‌కు వ్యతిరేకంగా ఉపాధ్యాయులను సమీకరించడానికి, ప్రజలతో కలిసి ప్రభుత్వ విద్యను రక్షించడానికి కృషి చేస్తుందన్నారు. పాఠశాల విద్యను బలోపేతం చేయాలని తమ టీఎఫ్ పనిచేస్తుందని తెలిపారు. ఉద్యోగ సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.శ్రీనివాసులు శ్రీహరి మాలకొండయ్య మోహన్ రెడ్డి ధర్మపురి ప్రసాదు తదితరులు ఉన్నారు.

# హెల్త్ క్లినిక్ సెంటర్లో దొంగతనం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం సచివాలయం-5 పరిధిలోనీ హెల్త్ క్లినిక్ సెంటర్‌లో దొంగతనం జరిగినట్లు ఎంఎల్‌హెచ్‌పి విజయలక్ష్మి తెలియజేసేరు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఏఎస్ఐ జయరాజ్ సచివాలయ ప్రాంతానికి చేరుకొని పరిసరాలను పరిశీలించగా కంప్యూటర్, టేబుల్, కుర్చీలు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. పలుమార్లు తలుపులు పగలగొట్టడం, కిటికీ అద్దాలు పగలగొట్టడం వంటివి జరగాయని విజయలక్ష్మి తెలియజేశారు. మందు బాబులు ఇక్కడ మందు సేవించి ఖాళీ సీసాలను ఇక్కడే పగలగొట్టడం పరిసరాలను అపరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ డ్యూటీ చేయాలంటేనే భయం భయంగా ఉంటుందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరేరు.

# ఎట్టకేలకు ఎమ్మెల్యే చొరవతో చేతి బోర్లు రిపేరు



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆదిమూర్తిపురం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో రెండు బోర్‌లు మరమ్మత్తులుకు గురిఅయి నీటికి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎన్ని సార్లు బోర్ లు రిపేరు చేపించండి అని అర్జీలు ఇచ్చినా ఎవ్వరు పట్టించు కొన్న పాపాన పోలేదు. ఈ విషయాన్ని తెలుసుకొన్న మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసరావు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి బోర్లు రెండు మరమ్మత్తులు చేపించమని మండల అధికారులు కు ఆదేశించారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ఆదిమూర్తిపురం గ్రామం తరుపున మహిళలు గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల వేణు, ఐత అశోక్, మహేంద్ర, దాసరి మధు బాబు, పి.మాల్యాద్రి, రామకృష్ణ, వెంకటేష్, నరసపనాయుడు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన కాకాణి పూజితమ్మ



**వెంకటాచలం, మేజర్ న్యూస్ :** వెంకటాచలం మండలం చవటపాళెం గ్రామంలో వైసీపీ నాయకుడు చను మూరు వెంకటేశ్వర్లు సతీమణి సుబ్బమ్మ గారి దశదినకర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి కాకాణి కుమార్తె కాకాణి పూజితమ్మ పాల్గొని, చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు.

# అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా మురళి

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా పి.మురళిని నియమించారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్‌గా ఉన్న మురళిని నెల్లూరు నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా బదిలీ చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థలో ఇప్పటికే ఇద్దరు అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రఘునాధరావు, వేణులు ఉండగా మరో అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా మురళిని నియమించారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్లను నియమించిన అధికారులు ఇక్కడున్న డిప్యూటీ సిటీ ప్లానర్ పద్మజ విశాఖపట్నంకు బదిలీ అయిన ఇంతవరకు ఆ పోస్టు భర్తీ చేయకపోవడం విశేషం.

# ఎర్రచందనం.. మైనింగ్ అక్రమాలపై యాక్షన్ ప్లాన్

- 5 రేంజ్ల పరిథిల్లో బౌండరీలు, ట్రెంచ్ల ఏర్పాటు
- రాపూరు.. ఆత్మకూరు రేంజ్ల పరిథిల్లో బౌండరీలు
- జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** జిల్లా వెలుగొండ అటవీ రిజర్వు ప్రాంతాలకే తలమానికమైన ఎర్రచందనం.. మైనింగ్ అక్రమాల నియంత్రణపై ఉన్నతాధికారులు రూపొందించిన ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ను అమలుచేసేందుకు రంగం సిద్ధమైనట్లు జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా తెలిపారు. బుధవారం ఆయన మేజర్‌న్యూస్ మాట్లాడుతూ.. అటవీ టెరిటోరియల్ డివిజన్ ఆధీనంలో ఉన్న ఉదయగిరి, కావలి, నెల్లూరు, రాపూరు, ఆత్మకూరు తదితర ఐదు రేంజ్ల పరిథిలో ఎర్రచందనం స్మగ్లర్ల తోపాటు మైనింగ్ మాఫియా, ఇతర చొరబాటుదారుల ప్రవే యంతో సాగిస్తున్న అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్టవేసే లక్ష్యంతో ఉన్నతాధికార యంత్రాంగం జారీ చేసిన ఆదేశాల మేరకు ట్రెంచ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదే క్రమంలోరాపూరు, ఆత్మకూరు రేంజ్ల పరిథిల్లో ఉన్న అటవీ రిజర్వు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకునేందుకు అవసరమైన బౌండరీలు (కందకాలు) ఈ ఏడాది మార్చిలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా నెల్లూరు రేంజ్ పరిథిలో 10.2 కిలోమీటర్ల పొడవుతోనూ, రాపూరు రేంజ్ పరిథిలో 22 బౌండరీ పిల్లర్స్, కాంపా నిధులతో మరో 12 ఎంపిట్స్, ఉదయగిరి రేంజ్ పరిథిలో 60 బౌండరీ పిల్లర్స్, మరో 3 కిలో మీటర్ల ట్రెంచ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తరుముకొస్తున్న వేసవి ఉష్ణోగ్రతల నేప థ్యంలో అమాయక అడవిజంతువుల దాహార్తిని తీర్చేందుకు నెల్లూరు, రాపూరు, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి రేంజ్ల పరిథిలోని వన్యప్రాణి సంచారిత ప్రాంతాల్లో సాసర్పిట్స్ (నీటితొట్టెలు) ఏర్పాటు చేయడం తోపాటు ప్రతి రోజు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎర్రచందనం, మైనింగ్ ఆథారిత ప్రాంతాలైన రాపూరు, నెల్లూరు రేంజ్ల పరిధిల్లో క్షేత్రస్థాయిలో నిఘాలు ముమ్మరం చేయడం తోపాటు గాలింపులు, కూంబింగ్లు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే సంబంధిత రేంజ్ ఆఫీసర్లు అందజేసే పూర్తి స్థాయి సమాచారంతో కూడిన నివె దికల తాలూకు వివరాలను మీడియాకు వెల్లడిస్తామన్నారు. ఇదేక్రమంలో ప్రభుత్వ ఆదేశానుసారం రెవెన్యూశాఖ చేపడుతున్న సమగ్ర భూసర్వే ప్రక్ర యలో అటవీశాఖ భాగస్వామ్యం కావడం జరిగిందని, ఆయా రేంజ్ల పరిథిలో ఎక్కడైనా అటవీ రిజర్వు భూములు ఆక్రమణకు గురైనట్లు గుర్తించిన వెంటనే సదరు భూములను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రకృతి ప్రసాదించిన ఎర్రచందనం, మైనింగ్ జోలికొస్తే ఉపేక్షించబోమని, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎర్రచందనం స్మగ్లర్ల ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ లక్షలాది రూపాయల విలువచేసే దుంగలు, వాహనాల తోపాటు నిందితులను అదుపులోకి తీసుకోవడంలో విశేష కృషి చేస్తున్న రేంజ్, డిప్యూటీ రేంజ్ స్థాయి అధికారుల తోపాటు సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, స్ట్రైకింగ్ ఫోర్స్, ఫైర్, ప్రొటెక్షన్ వాచర్లకు పేరు పేరునా అభినందనలు తెలిపారు. ఇదే తరహా ఉత్సాహంతో అరుదైన ఎర్రచందనాన్ని అక్రమార్కుల బారినుంచి కాపాడుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### సముద్రం పాలయ్యే గోదావరి నీటిలో

# ఆంధ్ర నీటి హక్కులును అడ్డుకునే హక్కు ఎవరికీ లేదు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ బీఆర్ఎస్ రాజకీయ క్రీడలో ఆంధ్రాను బలి చేయొద్దని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ నెల్లూరులో డిమాండ్ చేశారు. లోయర్ రిపేరియన్ రైట్స్ ప్రకారం దిగువ ప్రాంతాలలో ఉన్నవారికి నీటిపై సంపూర్ణ హక్కులు ఉంటా యి. ఆంధ్ర ప్రాంతంలో సముద్రం పాలయ్యే గోదావరి జలాలపై అభ్యం తరం తెలిపే హక్కు తెలంగాణకు లేదు. ఇంజనీరింగ్ అధికారులు లోయర్ రిపేరియన్ రైట్స్ హక్కులు మరిచినట్లున్నారు. 3వేల టీఎంసీల గోదావరి జలాలు ప్రతి సంవత్సరం సముద్రంలో కలుస్తున్నాయని లెక్కలు చెబుతు న్నాయి. అందులో 200 టీఎంసీలను ఆంధ్ర ప్రాంతంలోకి మళ్లించు కుంటామంటే తెలంగాణకే కాదు సిడబ్ల్యుసికీ కూడా అభ్యంతరం చెప్పే హక్కు లేదన్నారు. విభజన చట్టం ప్రకారం గోదావరి నికరజలాలు పంపిణీ పై స్పష్టత నివ్వాలని సిడబ్ల్యూసీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. సము ద్రంలో కలిసే మిగులు జలాలను వినియోగించుకోకూడదని ఏ ట్రిబ్యునల్ చెప్పలేదు. గోదావరి వరద జలాలను సముద్రంలో కలవకుండా ఒక్కసారి ఎగువ ప్రాంతమైన తెలంగాణ ఆపి చూపిస్తే ప్రపంచంలో చట్టాలనే తిరగ రాయవచ్చు. ట్రిబ్యునల్ తీర్పులు సుప్రీంకోర్టు తీర్పులు ఎన్ని ఉన్నప్పటికీ ఎగువ ప్రాంతా రాష్ట్రాలు వర్షాలు తక్కువగా కురిసినప్పుడు దిగువ రాష్ట్రాల కు తీరని అన్యాయం చేయడం మనం గమనిస్తూనే ఉన్నామన్నారు. గత 25 సంవత్సరాలలో కృష్ణా జలాలలో నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు కర్ణాటక సస్యశ్యామలంగా పంటలు పండించుకుంది. శ్రీశైలం నాగార్జునసాగర్ డ్యాములు నాలుగు పర్యాయాలు నీటి సంక్షోభాన్ని ఎదుర్కొన్నాయి. ప్రజల తాగునీటి అవసరాల కొరకు కూడా ఆంధ్ర రాష్ట్రంకు హక్కులు ఉన్నప్పటికీ ఆంధ్రకు పై భాగంలో ఉన్న కర్ణాటక తెలంగాణ నీటిని బిగదీసాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జల వనరుల శాఖలో కీలకంగా పనిచేసిన తెలంగాణ అధికారులు కేంద్ర జలశక్తి కార్యాలయంలో లాబీయింగ్ చేస్తూ లేని గోదా వరి జలల వివాదాన్ని సృష్టించారు. ఆంధ్ర వాళ్ళు పోలవరం నుండి బనక చర్లకు దోచుకుపోతారని ప్రచారం చేస్తున్నారు. రెండు నదుల బేసిన్లు ఒకటిగా కలిసి నీటి తరలింపు జరిగితేనే ఇతర రాష్ట్రాలకు ఆ నీటిలో వాటా అడిగే హక్కు ఉందని ట్రిబ్యునల తీర్పులు చెబుతున్నాయి. పోలవరం నుండి గోదావరి జలాలు బనకచర్ల ద్వారా కృష్ణ నీటిలో ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ప్రవహించే నీళ్లలో మాత్రమే తెలంగాణ నీటి వాటాల గురించి అడగాలి. దున్నపోతు ఈనిందిబిదూడను కట్టేయండి అన్నట్లుగా బీఆర్ఎస్ కాంగ్రెస్ వాదనలు ఉన్నాయి. 150 సంవత్సరాలకు మునుపు ప్రారంభమైన పోలవరం నేటికీ నిర్మాణంలోనే ఉంది. బనకచర్ల రిజర్వాయర్కు గోదావరి జలాలు చేరిపోయినట్లు మాకు నీటిలో వాటా ఏమైందని ప్రతిపాదనను చూసి రాజకీయ యుద్ధం ప్రారంభించారు. నీటి చట్టాల ప్రకారం మిగులు జలాలను దిగువ ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్‌కు సంపూర్ణంగా వినియోగిం చుకుని హక్కులు ఉన్నాయి. గోదావరి జలాలు సముద్రం బాలయ్య కన్నా తెలంగాణ ఎలా వినియోగించు కోవలో ఆచరణ సాధ్యమైన అంశాలను ప్రస్తావిస్తే బాగుంటుందని రమేష్ పేర్కొన్నారు. కాసా శ్రీనివాసులు బుధవారపు బాలాజీ, నరాల సుబ్బారెడ్డి, నీలిశెట్టి లక్ష్మణరావు, సోమ గోపాల్, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## మంత్రి ఆనంకు కుంభాభిషేక ఉత్సవ ఆహ్వానం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** చరిత్రప్రసిద్ధిచెందిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీఅలఘనాధస్వామి ఆలయంలో ఆగస్టు 5నుండి7వతేదీ వరకు జరుగ నున్న మహాకుంభాభిషేక మహోత్సవంకు ఆలయకమిటీ ప్రతినిధులు బుధ వారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆహ్వానించారు. ఆలయం పున ర్నిర్మించి 12సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా మహాకుంభాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిద్దామని వివరించారు. అత్యంత చారిత్ర్యాత్మక దేవాలయంలో జరిగే ఈకార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహిద్ధామని, తాను హాజరవుతానని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పట్టణ ప్రముఖులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోనసముద్రంలో సుపరిపాలనలో తొలిఅడుగు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షులు దేవరాల గంగాధర్ యాదవ్, ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఆరికట్ల. జనార్ధన్ నాయుడు, మాజీ టీడీపీ మండల అధ్యక్షులు శాఖమూరి నారాయణ, మాజీ భీమవరం సొసైటీ ఛైర్మన్ యర్రమల్ల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో డీసీపల్లి పంచాయతీ కోనసముద్రం గ్రామంలో మీ సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికలకు ముందు చేసినటువంటి వాగ్దానాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తున్నారన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కన్నమనేని.శంకరయ్య, డీసీపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు రెడ్డెం రాజా రెడ్డి, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బీద మస్తాన్ రావు జన్మదిన వేడుకలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ జన్మదినం సందర్భంగా బోగోలు మండలం మంగమూరు ఆదరణ కేంద్రం బుధవారం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా కావలి మాజీ ఏఎంసీ దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్ పిల్లల మధ్య కేక్ కటింగ్ చేశారు. ఆదరణ కేంద్రంలోని సభ్యులకు రాగి సంగటి కోడిగుడ్డు చికెన్ కర్రీ వారి అందజేశారు. బీద మస్తాన్‌రావు పేదల మనిషి అతను చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారనీ, ఆయన రాజకీయపరంగా ఎన్నో మంచి పదవులు పొందుతూ కంపెనీ ద్వారా ఎంతో మందికి జీవన ఉపాధి కల్పిస్తూ రాజకీయంగాను ట్రస్ట్ ద్వారా పేదలకు సహాయం చేస్తున్నారనీ అన్నారు. ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటూ మరొక్కసారి హృదయపూర్వకంగా జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఇంత గొప్పగా నిర్వహించి చేసినందుకు పిల్లలకి మంచి పోషకమైన ఆహారాన్ని అందిం చినందుకు బిఎంఆర్ అభిమాని మద్దిబోయిన శేషు యాదవ్‌కి ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి శేషు యాదవ్, శ్రీనివాసులు, ఆనంద్ మదన్, బలరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలో ఇంద్రానగర్కాలనీలో బుధవారం శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలమేరకు టిడిపి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ పి.చంచల బాబు యాదవ్ ఆధ్వర్యంలో. గడప గడపకు సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు ఆవిష్కరించి. కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనుగడప గడపకు తిరిగి ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న యాదవ్ మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు మైనార్టీ సెల్ షేక్ రియాజ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లిపోగు రాజా అక్కమ్మ ఉప్పుటూరు పెద్ద వెంకటయ్య మట్ల నాగయ్య రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకుల ఆధ్వర్యంలో సైకిళ్ళ పంపిణీ

## అతిథిగా మంత్రి ఆనం, టిడ్కో చైర్మెన్ వేములపాటి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం టి.మస్తాపురంలో జనసేన నాయకులు ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. 16మంది విద్యార్థులకు జనసేన యువ నాయకులైన చదలవాడ హరీష్-మృదుల దంపతులు సైకిళ్ళను సమకూర్చగా అతిథులుగా హాజరైన రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర టిడ్కో చైర్మెన్ వేములపాటి అజయ్‌కుమార్‌ల చేతులమీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులు కోలగట్లనుండి వాసిలి స్కూలకు 4కిలోమీటర్లు నడిచివెళుతుండగా స్పందించిన హరీష్ దంపతులు స్వంత నిధులతో సేవాభావంతో సైకిళ్ళను సమకూర్చారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. హరీష్, మృదులలను అభినందించారు. భవిష్యత్తులో మరింతగా సామాజిక సేవలందించాలని వారిని కోరారు. రాష్ట్రంలో కూటిమి ప్రభుత్వం ఏడాది పాలనలో అనేక సంక్షేమకార్యక్రమాలు అమలు చేసిందని, అభివృద్ధి సాధిస్తుందని, ఆ వివరాలను ప్రజలకు తెలియజేసేందుకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ప్రారంభించిందని, ఆత్మకూరులో తాను ప్రారంబించానని, ఈకార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా ఎక్కడికక్కడ పాల్గొనాలని ఆయన సూచించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



పిలుపుమేరకు సేవాకార్యక్రమంలో భాగంగా హరీష్ దంపతులు విద్యార్థులకు సైకిళ్ళు అందించి వారికి నడకబెడద తప్పించారని టిడ్కో చైర్మెన్ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మాజీ మండలాధ్యక్షుడు కటారి రమణయ్య, నెల్లూరుకు చెందిన జనసేన నాయకుడు నూనె మల్లికార్జునయాదవ్, ఆత్మకూరు ఆర్డీవో బి.పావని, తహశిల్దారు పద్మజాకుమారి, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, తుమ్మల చంద్రారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, అబ్బూరు రమేష్‌నాయుడు, బాణా శ్రీనివాసులురెడ్డి, కర్నాటి రవికుమార్‌రెడ్డి, జనసేన నాయకులు గునుకుల కిషోర్, జమీర్, పసుపులేటి శ్రీరామ్, దాది భానుకిరణ్, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేటు పాఠశాలలను మూసివేసి నిరసన నేడే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పలువురు అధికారుల వైఖరి, వారు తీసుకుంటున్న చర్యలకు నిరసనగా ప్రవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలలను గురువారం మూసివేసి నిరసన తెలుపుతామని ఆత్మకూరు నియోజకవర్గ అపుస్మా నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు వారు కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు. కొందరు స్తానిక అధికారులు స్వేచ్ఛాయుత, ఏకపక్ష చర్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సరైన ధృవీకరణలు లేకుండా ఆర్‌టిఈ12(1)సి అడ్మిషన్లు బలవంతం చేయడం, షోకాజ్‌నోటీసులు జారీచేయడం, పక్షపాతతనిఖీలు, అగౌరవంగా, బలవంతంగా సమాచారపద్ధతులను ఉపయోగించడం తదితరాల పాఠశాలల పరిపాలనను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయన్నారు. 1000కిపైగా పాఠశాల యాజమాన్యాల్లో, 3లక్షలమంది సిబ్బందిలో అశాంతిని, అలజడిని సృష్టిస్తున్నాయన్నారు. ఈపరిస్థితి 40లక్షలమంది విద్యార్థులపై ప్రభావం చూపుతుందన్నారు. ప్రభుత్వం ఒక విద్యార్థిపై చేస్తున్న తలసరి వ్యయంలో అనగా 90వేలరూపాయల్లో దాదాపు నాలుగవవంతుకన్నా తక్కువ ఫీజు తీసుకుంటూ రాష్ట్రంలో 80శాతం బడ్జెట్ ప్రవేటు పాఠశాలలు, 50శాతం కన్నా ఎక్కువ మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యాసేవలందిస్తున్నామన్నారు. అందుకే తాము ఆందోళన చెందుతూ నిరసన తెలియజేయనున్నామన్నారు. తమ ఆందోళనను ప్రభుత్వ గమనించాలని, నియమాల ఆధారిత, పారదర్శక అమలును నిర్ధారించాలని, లక్షలాదిమంది విద్యార్థులకు సరసమైన, నాణ్యమైన విద్యను అందించడానికి కట్టుబడి ఉన్న ప్రవేటు స్కూళ్ళపై నిరంతర వేధింపులు ఆపాలని వారు కోరారు. ఈసమావేశంలో అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హెచ్.వి.రమణారెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎస్.రామ్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు కోటేశ్వరరెడ్డి, గౌరవాధ్యక్షుడు టి.సి.వి.సుబ్బయ్య, వివిద పాఠశాలల కరస్పాండెంట్లు జి.సురేష్‌బాబు, ఎం.చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదకుటుంబానికి ఆర్ధికసాయమందించి మార్గదర్శకుడు

## పేదకుటుంబాన్ని దత్తత తీసుకున్న జనసేన నాయకుడు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన వినూత్న కార్యక్రమం మార్గదర్శకులు, బంగారుకుటుంబం ఆత్మకూరులో గత నెలలో ఆయన పర్యటించిన సందర్భంగా ప్రకటించగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రోత్సాహంతో పలువురు ముందుకొస్తున్నారు. బుధవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని టి.ముస్తాపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆధ్వర్యంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతులమీదుగా ఒక పేద విద్యార్థినికి నగదు అందజేశారు. మర్రిపాడు మాజీ మండలాధ్యక్షుడు మార్గదర్శకుడుగా ఎంపికైన కటారి రమణయ్య ఒక గిరిజనపేద కుటుంబాన్ని బంగారుకుటుంబంగా దత్తత తీసుకకున్నాడు. ఈ కుటుంబంలో ఒక విద్యార్థిని ఐఐఐటి సీటు సాధించినా ఆర్ధకవెసులుబాటు లేనందున రమణయ్య 30వేల రూపాయల నగదును మంత్రి చేతులమీదుగా అందజేశారు. ఆకుటుంబాన్ని వృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈసందర్భంగా





ఆత్మకూరుకు చెందిన ఒక పేద ముస్లిం కుటుంబాన్ని బంగారుకుటుంబంగా నిర్ణయించి మార్గదర్శిగా జనసేన నాయకులు చదలవాడ హరీష్-మృధుల దంపతులు దత్తత తీసుకున్నారు. వారిని మంత్రి ఆనం అభినందించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరులో అమలవుతుండడం సంతోషదాయకమన్నారు. దాదాపు 1400మందిని ఇలాంటి బంగారుకుటుంబం, మార్గదర్శకులుగా సర్వేలో గుర్తించామని ఆర్డీవో పావని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మెన్ వేములపాటి అజయ్‌కుమార్, మర్రిపాడు మాజీ మండలాధ్యక్షుడు కటారి రమణయ్య,నెల్లూరుకు చెందిన జనసేన నాయకుడు నూనె మల్లికార్జునయాదవ్, ఆత్మకూరు ఆర్డీవో బి.పావని, తహశిల్దార్ పద్మజాకుమారి, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, తుమ్మల చంద్రారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, అబ్బూరు రమేష్‌నాయుడు, బాణా శ్రీనివాసులురెడ్డి, కర్నాటి రవికుమార్‌రెడ్డి, జనసేన నాయకులు గునుకుల కిషోర్, జమీర్, పసుపులేటి శ్రీరామ్, దాది భానుకిరణ్, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ నేత చల్లా జన్మదినోత్సవం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో సీనియర్ తెలుగుదేశం నాయకుడు, మాజీ పంచాయతీ ఉపసర్పంచ్ చల్లా రవికుమార్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని బుధవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 60మంది 60యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. 18వ వార్డు పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రవికుమార్‌రెడ్డి అభిమాని షరీఫ్ మాట్లాడుతూ.. రవికుమార్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈరక్తదానం పలువురికి ప్రాణదానమని, అందుకే సామాజికసేవా కార్యక్రమంగా తాము ఏర్పాటు చేశామన్నారు. తమ అభిమాన నాయకుడు రవి కుమార్‌రెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలని, ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వరాలతో విలసిల్లాలని, భవిష్యత్తులో రాజకీయ పురోగతి పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చల్లా రవికుమార్‌రెడ్డి అభిమా నులు చల్లా రూపేష్‌రెడ్డి, చల్లా మోహన్‌రెడ్డి, చల్లా జైనీష్‌రెడ్డి, షేక్ షరీఫ్, మహేంద్ర, జస్వంత్, లక్ష్మయ్య, చందు, షరీఫ్, చిన్న, పవన్, కళ్యాణ్‌లు పాల్గొన్నారు.

## మాదాల ఉత్తరక్రియల్లో గూటూరు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్‌పరిధిలోని పేరారెడ్డి పల్లిలో తెలుగుదేశం నాయకుడు, సాగునీటి సంఘ చైర్మెన్ మాదాల మస్తాన్‌నాయుడు ఉత్తరక్రియలు బుధవారం నిర్వహించగా రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు గూటూరు మురళీకన్నబాబు పాల్గొన్నారు. మస్తాన్ నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాదాల మృతి అత్యంత బాధాకరమని కన్నబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి తీవ్రమైన లోటు అని ఆయన పేర్కొన్నారు. మస్తాన్‌నాయుడు ఉత్తరక్రియలకు తెలుగుదేశం, బిజెపి, జనసేన, వైసిపి తదితర పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలుతో మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎస్ పేట మండల టీడీపీ కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఏఎస్ పేట సర్పంచ్ షేక్ తాజ్ ఉనీసా జిలాని భాష ఆధ్వర్యంలో స్థానిక ఎస్టి కాలనీ బస్టాండ్ సెంటర్లో సుపరిపాలనలో తొలి అడుగులు భాగంగా ఇంటింటా తిరిగి మొదటి సంవత్సరంలో అందజేసిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్ దేవరాల హజరతయ్యా నాయకులు అనిల్ కుమార్ టీడీపీ అధ్యక్షులు షాను నీలం గోవిందయ్య సురేష్ వివిధ గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖలో.. కుటుంబ నేపథ్య వాతావరణం

- ప్రభుత్వ ప్రోత్సాహం.. ఉన్నతాధికారుల సహకారం మరువలేనివి
- మహీంద్రా బొలేరో వాహనాలు అందజేయడం హర్షణీయం
- అటవీ క్షేత్రాధికారుల సంతోషం..ధన్యవాదాలు





**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** జిల్లా అటవీశాఖలో చిన్నా.. పెద్దా అన్న స్థాయిల తారతమ్యాలు లేకుండా అన్ని స్థాయిల ఉద్యోగులు సమన్వయంతో పనిచేయడం, తోటి ఉద్యోగుల కష్టసుఖాల్లో ఆత్మీయతతో పాలుపంచుకునే మనస్తత్వాలు వెరచి ఆరోగ్యకర వాతావరణంలో కుటుంబ సభ్యుల నేపథ్యం ఉంటుందని నెల్లూరు, రాపూరు, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి రేంజ్ల అటవీ క్షేత్రాధికారులు ఎస్ మాల్యాద్రి, పందిళ్ల రవీంద్రబాబు, రావు శేఖర్, కుమార్ జాలు సంతోషం వ్యక్తం చేశారు. బుధ వారం వారు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలోని వివరాలిలా ఉన్నాయి. జిల్లాలో ఎర్రచందనం అక్రమరవాణా, అసాంఘిక కార్యకలా పాలు అధికారులకు సవాల్ మారుతున్న నేపథ్యంలో అటవీ అధికారులు వాడే పురాతన వాహనాలు అడపాదడపా మరమ్మత్తులకు గురవుతూ మొరాయిస్తుండటంతో తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్న ఉద్యోగులు అందులె కపోతున్నాయని. దీంతో సంఘటనా స్థలానికి చేరుకోవడం ఆలస్యమవుతుండటం వంటి కారణాల వల్ల స్మగ్లరు, చొరబాటుదారులు, అక్రమార్కుల మాఫియా ఉపయోగిస్తున్నరన్నింగ్ కండిషన్ కలిగిన కంపెనీ వాహనాలను చేదించడం కష్టతరంగా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో అటవీ అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకున్న జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా చొరవతో అటవీ ఉన్నతాధికార యంత్రాంగాన్ని ఒప్పించి.. మెప్పించి సానుకూల స్పందనతో ఫీల్డ్ వర్క్ సబ్డిఎఫ్ వో, రేంజ్. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ స్థాయి అధికారుల సౌకర్యార్థం కాంపా స్కీమ్ కింద మంచి కండిషన్ కలిగిన 10 అధునాతన మహీంద్రా బొలేరో వాహనాల మంజూరుకు అవసరమైన అనుమతులు పొందారని, ఈక్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన 6 మహీంద్రా బోలేరో వాహనాలు ఈ ఏడాది మార్చిలో అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన 4వాహనాలు కూడా త్వరలోనే అందుబాటులోకి రానుండటం సంతోషదాయకమని, కింద స్థాయి అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న అసౌకర్యాల పట్ల ఉన్నతాధికారులు సానుకూల స్పందనతో సహకరిస్తు న్నారని, ఇది వారి చిత్తశుదికి నిదర్శనమన్నారు. అత్యవసర డిపార్ట్మెంట్గా గుర్తింపు కలిగిన అటవీశాఖ టెరిటోరియల్ విభాగంలోని ఉద్యోగుల భద్రత దృష్ట్యా ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం.. కష్టకాలంలో సైతం వెన్నంటే ఉంటూ దిశ నిర్దేశిత మార్గదర్శకాలతో భరోసా ఇస్తున్న అటవీ ఉన్నతాధికారుల సహకారం మరువలె నివన్నారు. ఈ నెలాఖరులోనూ, ఆగస్టులోనూ పలువురు డిప్యూటీ రేంజ్ ఆఫీసరు బీట్ ఆఫీసర్లు, క్షేత్రస్థాయి అధికారుల పదవీకాలాలు ముగియనుండటంతో ఉద్యోగ విరమణ చేయనున్నారని, సర్వీసులో తాము పాటించిన నీతినిజాయితీలు, సాధించిన విజయాలు, అందుకున్న ప్రశంసలు, పొందిన అవార్డు. రివార్డుల తోపాటు ప్రభుత్వ ప్రోత్సాహం.. ఉన్నతాధికారుల సహకారంతో అందజేసిన అధునాతన వాహనాల్లో ఫీల్డ్వర్క్ చేసిన అనుభవాలు శేష జీవితంలో తీపిజ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. మరో జన్మంటూ ఉంటే కుటుంబ నేపథ్యం కలిగిన అటవీశాఖలోనే ఉద్యోగులుగా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు వారు ఆకాంక్షించారు.


# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి



- జిల్లాల్లో 5810 ట్రాన్స్ ఫార్మర్లకు మరమ్మత్తులు
- రిపేరు కేంద్రాల సిబ్బంది పనితీరు అభినందనీయం
- ఉమ్మడి జిల్లా పర్యవేక్షక ఇంజనీరు విజయన్

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఉమ్మడి నెల్లూరు జిల్లాల్లోని ట్రాన్స్ఫార్మర్ల మనుగడపై సంబందిత ఇంజనీర్లు, సిబ్బంది సమన్వయంతో కూడిన ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని నెల్లూరు జిల్లా పర్యవేక్షక ఇంజనీరు విజయన్ సూచించారు. స్థానిక విద్యుత్భవన్లో బుధవారం ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మత్తు కేంద్రాల పర్యవేక్షణాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వేలూరి విజయన్ మాట్లాడుతూ.. జిల్లాలోని నెల్లూరు, కావలి, ఆత్మకూరు డివిజన్ల పరిధిల్లో విద్యుత్ సంస్థకు సంబందించిన ట్రాన్స్ ఫార్మర్స్ మరమ్మత్తు కేంద్రాలు-3 తోపాటు మరో 3 ప్రైవేటు ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మత్తు కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వేసవి సీజన్ దృష్ట్యా ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మత్తు కేంద్రాలు రోజుకు 24 గంటల చొప్పున 3 షిఫ్టుగా పనిచేస్తున్నారని తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో ఎక్కువగా ట్రాన్స్ ఫార్మర్స్ మరమ్మత్తులకు గురవుతుంటాయని, వెంటనే రిపేరు చేసి పంపవలసి ఉంటుందన్నారు. వేసవిలో తాగు, సాగునీటికి అవసరమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు తొలిప్రాధాన్యతను ఇస్తున్నామని, జిల్లాల్లో ఎక్కడైనా తాగు, సాగునీటి ట్రాన్స్ ఫార్మర్లు మరమ్మత్తులకు గురైనట్లు గుర్తించిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన మార్చాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాల్లో మరమ్మత్తులకు గురైన 5810 ట్రాన్స్‌ఫార్మర్లకు యుద్ధప్రాతిపదికన రిపేర్లు చేయించి ఫీల్డ్కు పంపడం జరిగిందన్నారు. ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ తగ్గించడం. ఓవర్లోడ్ క్రమబద్ధీకరణ ముందున్న లక్ష్యాలన్నారు. ఎంతో కష్టపడి పనిచేస్తున్న రిపేరు కేంద్రాల సిబ్బంది పనితీరు అభినందనీయమన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల అవసరతను అధికారులు ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే ఆయా ప్రదేశాలకు కొత్త ట్రాన్ ఫార్మర్స్ పంపాలని ఆదేశించారు. ఫీల్డ్ ఇంజనీర్లు, ఎస్పీఎం ఇంజనీర్లు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలని, ఆయిల్ తక్కువగా ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే మార్చాలని సూచించారు. ఈసమావేశంలో ట్రాన్స్‌ఫార్మర్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు షేక్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో ప్రమాణాలను పాటించండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో సూచించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ వైఓ నందన్ నిర్వాహకులను ఆదేశించారు. స్థానిక మద్రాస్ బస్టాండ్ కూరగాయల మార్కెట్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ బుధవారం సందర్శిం చి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్లలో చల్లటి, సురక్షిత తాగు నీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, టోకెన్ విధానం ద్వారా మాత్రమే ప్రజలకు ఆహారాన్ని అందించాలని క్యాంటీన్ నిర్వహకులకు కమిషనర్ సూచించారు. నిర్దేశించిన మోతాదు నాణ్య మైన ఆహారం అందించాలని, క్యాంటీన్ ప్రాంగణాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆహారం ప్లేట్లు, ఇతర వంట సామాగ్రిని క్రమం తప్ప కుండా పరిశుభ్రంగా ఉంచుకొని, విచ్చేసే ప్రజలతో సాదరంగా మెలగాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు క్యాంటీన్ కు విచ్చేసి ఆహారం స్వీకరిస్తున్న వారి సంఖ్య, సరఫరా చేస్తున్న ఆహారం మోతాదు, తదితర వివరాలను ఎప్పటికప్పుడు నివేదికగా క్యాంటీన్ల వారీగా అందించాలని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు. అనంతరం స్థానిక పొగతోట ప్రాంతంలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను కమిషనర్ పర్యవేక్షించారు.

## బీఎల్ఓలకు 5న శిక్షణా కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సూచనల మేరకు అనగా ఐదవ తేదీ ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు మండలంలోని అందరు బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహింపబడుతుందని తహసిల్దార్ ఎస్ఎం హమీద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ హాలులో జరుగుతుందని ఆయన తెలిపారు. కావున అందరూ బీఎల్ఓలు హాజరు కావాలని ఆయన తెలియ చేశారు. ఎవరైనా గైర్హాజరైనట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలియ చేశారు.

## దామిశెట్టికి నివాళి : మాజీ ఎమ్మెల్యే వంగవీటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు దామిశెట్టి శ్రీనివాస నాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, విజయవాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ బుధవారం దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతి గల కారణాలను అక్కడే ఉన్న డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ దామిశెట్టి బాలసురేష్ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, మాజీ డైరెక్టర్ దామిశెట్టి మల్లికార్జునరావు, కాలేజీ ప్రిన్సిపాల్ టీవీ రావు, కాలేజీ సిబ్బంది, దామిశెట్టి కుటుంబ సభ్యులు రంగా అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత హెూమియో వైద్యశిబిరం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఇనమడుగు గ్రామంలోని రామక్రిష్ణానాందాశ్రమంలో జరుగుతున్న భజన కార్యక్ర మాల్లో భాగంగా బుధవారం ఉదయంఉచిత హెూమియో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబరంలో ఇనమడుగు ప్రభుత్వ హెూమియో వైద్యులు డాక్టర్‌కరుణాకర్ రోగులందరికి ఆరోగ్యపరిక్షలు నిర్వహించి, బిపి కూడ చూసి వారి భాదలకు సరిపడా హెూమియో మందులను ఉచితంగా అందజేశారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది రోగులను పరిక్షించారు ఏక్కువగా బీపీ సమస్యలు కీళ్లనొప్పులు, జీర్ణకోశవ్యాధులు, శ్వాసకోసవ్యాధులు గమనించారు రోగులందరికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అలాగే వాతావరణంలో మార్పు లు అనగా వర్షాకాలం వస్తున్న సందర్బముగా సిజనల్ వ్యాధులు రాకుం డా కూడా ఎలా జాగ్రత్తలను తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్ర మంలో ఎంఎన్ఓ రామక్రిష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వహాకులు శ్రీనివాసులుకి డాక్టర్ కృతజ్ఞతులు తెలిపారు.

## జోసెఫ్‌పేటకు చెందిన వ్యక్తి రోడ్డుప్రమాదంలో మృతి

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండలంలోని మలుగుంట సంగం టర్నింగ్ వద్ద దారుణ రోడ్డుప్రమాదం జరిగింది. జోసెఫ్‌పేట గ్రామానికి చెందిన కాకి విన్సెంట్ (42) ద్విచక్రవాహనాన్ని నిర్లక్ష్యంగా నడుపుతూ స్కిడ్ అయి పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. తలకు తీవ్ర రక్త స్రావం ఏర్పడిన నేపథ్యంలో కుటుంబ సభ్యులు కిమ్స్ ఆసుపత్రికి తరలిం చారు. పరిస్థితి విషమించడంతో అనంతరం జీజీహెచ్‌కు తరలించగా, అక్కడ 01 జూలై సాయంత్రం సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుని భార్య కాకి జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే రాక

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా సైదాపురం మండలానికి గురువారం వెంకటగిరి ఎమ్మెల్యే ఎమ్మెల్యే కురుకుండ్ల రామకృష్ణ సైదాపురం మండలం దేవరేమూరు కట్టుబడి పల్లికి మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పరిపాలన తొలి అడుగు కార్యక్రమకి రానున్నట్లు సైదాపురం మండల ఎంపీడీవో తెలిపారు.

# రాష్ట్రసర్వతోముఖాభివృద్ధి సంకల్పం

- అభివృద్ధి ఆశయం.. సంక్షేమం లక్ష్యం
- హామీలు అమలులో అంకితభావం : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సంకల్పంగా, అన్ని ప్రాంతాల అభివృద్ధి ఆశయంగా, అన్నివర్గాల సంక్షేమం లక్ష్యంగా, ఇచ్చిన హామీలు అమలుచేయడంలో అంకితభావంతో తమ కూటమి ప్రభుత్వం ఏడాదిపాలన విజయవంతంగా పూర్తిచేసుకున్నామని, ప్రజలకు సుపరి పాలన అందించామని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి వెల్లడించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని తొలిరోజైన ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని టి.ముస్తాపురంలో అధికా రులు, ప్రజాప్రతినిధులు, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలతో నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల సమ యంలో, నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, ఇచ్చిన మ్యానిఫెస్టో ప్రకారం తమ పాలన సాగుతుందన్నారు. పెన్షన్లు గణనీయంగా పెంచి దేశంలో ఏరాష్ట్రంలోలేని విధంగా అందజేస్తు న్నామని, మహిళలకు ఉచిత గ్యాస్‌సిలిండర్లను ఇచ్చామని, తల్లికివందనం పేరుతో విద్యార్థుల తల్లులకు నగదు జమచేశామని, ఐదురూపాయలకే పేదలకు కడుపునింపే అన్నాక్యాంటీన్లను పున:ప్రారంభించామని, మెగా డివిఎస్‌సి వేశామని, పరిశ్రమలు తీసకురానున్నమని, తద్వారా ఉద్యోవ కాశాలు కల్పించనున్నామని ఆయన పేర్కొన్నారు. ఈనెలలో రైతులకు అన్నదాతసుఖీభవ పథకంద్వారా నగదు ఇవ్వనున్నామని, వచ్చేనెల15నుండి మహిళలకు ఉచితబస్‌సౌకర్యం కల్పిస్తున్నామని, అనంతరం ఆడబిడ్డనిధి కార్యక్రమం అమలుచేస్తామని ఆనం వివరించారు. యువతకు ఉద్యోగావకా శాలకోసం పరిశ్రమలు తెచ్చామని, ప్రాజెక్టుల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభించామని, రోడ్ల గుంతలు పూడ్చించామని, మత్స్యకార్మికులకు వేటనిషేధభృతి 20వేలరూపాయలకు పెంచామని, అనేకానేక అభివృద్ధి కార్యక్రమాలకు బాటలు వేస్తున్నామని, ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా అన్న సంక్షేమకార్యక్రమాలు అమలు చేస్తున్నామని, అభివృద్ధికి కోట్లాదిరూపాయల నిధులు సాధించామని, ఇంకా సాధించ నున్నామని రామనారాయణరెడ్డి వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క ఏడాదిలోనే ఈకార్యక్రమాలు విజయవంతంగా ఇచ్చిన మాటప్రకారం నిర్వహించి ప్రజలకు యసుపరిపాలన అందించి తొలిఅడుగు వేశామని, ఈ వివరాలను ప్రజలకు వివరించేలా ప్రభుత్వం సుపరిపాలనలో తొలిఅడగు కార్యక్రమం నిర్ణయించుగా ప్రారంభించామన్నారు. ప్రజలు ఈ వివరాలను అన్నింటిని తెలుసుకోవాలని ఆనం కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, తహశీల్దారు పి.పద్మజకుమారి, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, ఇరిగేషన్ ఈఈ రవి, మెప్మా సివో జి.మాధవి, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ తెలుగుదేశం పరిశీల కులు బుల్లెట్‌రమణ, బిజెపి నాయకులు కుదుముల సుధాకర్‌రెడ్డి, సున్నా సంతోష్‌కుమార్, టిడిపి నియోజకవర్గ నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తమ్ముల చంద్రారెడ్డి, రాష్ట్ర టిడిపి నాయకుడు దావా పెంచలరావు, ఏఎస్‌పేట, సంగం, అనంతసాగరం మండల టిడిపి అధ్యక్షులు అబ్బూరు రమేష్‌నాయుడు, బాణా శ్రీనివాసులురెడ్డి, మెట్టుకూరు కృష్ణారెడ్డి, టిడిపి జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మెులబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివ కోటారెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, కొప్పోలు రమాదేవి, మాదాల శ్రీనివాసులునాయుడు, టిడిపి నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, గంగపట్ల చంద్రశేఖరయ్య, నలిశెట్టి శ్రీనయ్య, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, కర్నాటి రవీంద్రారెడ్డి, హయత్‌బాషా, వల్లూరు వెంకటరమణారెడ్డి, తూమాటి తిరుపతినాయుడు, దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, కాపా వెంకట సుబ్బయ్య, లక్ష్మీనరసారెడ్డి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను ఎగవేత దారులు, అనధికార నిర్మాణాలు లేదా అనుమతు లను అతిక్రమించి అదనపు అంతస్తులు చేపట్టిన నిర్మాణ యజమానులపై క్రిమినల్ చర్యలకు న్యాయస్థానాల ద్వారా దాఖలు చేసిన కేసులను మాఫీ చేసుకునేందుకు కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో బుధ వారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిషనర్ మాట్లాడారు. నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను ఎగవేత దారులు 265 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సమన్లు జారీ చేసి ఉన్నారని, వారంతా నెల్లూరు జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఈనెల 5వ తేదీన నిర్వహించనున్న నేషనల్ లోక్ అదాలత్ కు హాజరై బకాయిల మొత్తాలను అపరాధ రుసుము తో సహ చెల్లించి కేసులను మాఫీ చేయించు కోవాలని కమిషనర్ సూచించారు. జిల్లా ప్రధాన న్యాయస్థానం ప్రాంగణంలో ఆరోజు ఏర్పాటు చేసే ఎన్ఎంసీ పన్నుల వసూలు కేంద్రంలో చెల్లింపులు జరపవచ్చని, బకాయిలను అపరాధ రుసుముతో సహ చెల్లించని వారిపై మూడు సంవత్సరాల వరకు కారాగార శిక్ష విధించేందు కు చట్టం అనుమతిస్తుందని కమిషనర్ తెలియ జేశారు. సుప్రీం కోర్టు వారి ఆదేశాల మేరకు ప్రతి 3నెలలకు నేషనల్ లోక్‌అదాలత్‌ను నిర్వహి స్తారని, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వ ర్యంలో ప్రతి శనివారం జిల్లా ప్రధాన న్యాయ స్థానంలో లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తారని కమిష నర్ తెలిపారు. సాధారణ పేద మధ్యతరగతి బకాయిదారులు కాకుండా భారీ మొత్తంలో మొండి బకాయిలు ఉన్నవారినుంచి పన్నులను వసూలు చేసేందుకు క్రమం తప్పకుండా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా చట్టపరమైన చర్యలను తీసుకుంటామని కమిషనర్ తెలియ జేశారు. ఈ సమావేశంలో మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రంగారావు పాల్గొన్నారు.

# 'నక్ష' అధునాతన సర్వే సాంకేతికతపై అవగాహన పెంచుకోండి : కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశాల మేరకు రెండు రోజులపాటు 'నక్ష' ప్రాజెక్ట్ పై నిర్వహిస్తున్న శిక్షణ ద్వారా పూర్తిస్థాయిలో అధునాతన సర్వే సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని వార్డు సచివాలయ కార్యద ర్శులకు కమిషనర్ వైఓ నందన్ సూచించారు. స్థానిక హరనాథపురంలోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజీలో రెండు రోజులు పాటు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ బుధవారం పాల్గొన్నారు. శిక్షణ ద్వారా వార్డు సచివాలయ కార్యదర్శులకు నిపుణులు అందిస్తున్న విషయ పరి జ్ఞానాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 'నక్ష సర్వే' భూమి సర్వేను మ్యాప్ చేసే ప్రక్రియ అని వివరించారు. ఈ సర్వే ద్వారా భూమి సరిహద్దులు, సర్వే నెంబర్లు, ఇతర ముఖ్యమైన వివరాలను నమోదు చేయగలమని తెలిపారు. శిక్షణలో భాగంగా నక్ష ప్రాజెక్ట్ విధి విధానాలు, అధునాతన సర్వే సాంకేతికత, నగరపాలక సంస్థ పరిధిలో సర్వే



చేయు విధానం, వెబ్ అప్లికేషన్, ప్రయోగాత్మకంగా లైవ్ సర్వే విధానం, రోవర్ల వినియోగం తదితర అంశాలపై నిపుణులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణలో రెవెన్యూ, అడ్మిన్, ప్లానింగ్, అమెనిటీస్ వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.




సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**


# మానవత్వం చాటుకున్న వీఆర్వో జ్యోతి

- ఎస్టీ మహిళకు తన సొంత నగదు 3వేలు అందజేత



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** గంగపట్నం పంచాయతీలోని ఒక ఎస్టీ మహిళకు పెన్షన్ రాణి కారణంగా గంగపట్నం విఆర్వో జ్యోతి తన సొంత నగదు 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. మానవత్వాన్ని చాటుకున్న వీఆర్వోకి సచివాలయం సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమ కార్యక్రమంలో ఉపసర్పంచి కొండూరు వెంకటరమణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఎంపీ, ఎమ్మెల్యేల రాక

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం ఉదయగిరి పట్టణం దిలార్పు వీధిలో నిర్వహించే కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు మండల టీడీపీకి కన్వీనర్ చింతన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తంగా ఉండండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఉదయగిరి మలేరియా సభ్యూనిటీ అధికారి నౌషద్ బాబు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పీసీ అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలు భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు నివాసంలో నీరు నిలవకుండా నీటిని తొలగించి శుక్రవారం గైడే పాటించాలన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వైద్యానికి సిబ్బంది పాల్గొన్నారు.